INDIAN ROADS CONGRESS
77th ANNUAL SESSION
15 -18 DECEMBER, 2016
HYDERABAD (TELANGANA)

## హైదరాబాద్ లో డిసెంబర్ 15వ తేది నుంచి 18వ తేది వరకు జరుగు 77వ IRC వార్షికసమావేశముల గురించి సంక్షిప్త వివరణ:

### ఇండియన్ రోడ్ కాంగ్రెస్:

1927 వ సంవత్సరంలో శ్రీ M.R. Jayakar నేతృత్వంలో రహదారుల అబివృద్ధి సంస్థ ఏర్పడింది. ఆ సంస్థ యొక్క ఉద్దేశం దేశంలో రహదారుల ఇంజినీర్లు మరియు నిపుణులకు రహదారుల నిర్మాణంలో మరియు నిర్వహణలో దిశానిర్దేశం చేయటం. ఆ సంస్థ మొదటి సమావేశంలో రహదారుల ఇంజినీర్లు మరియు వృత్తి నిపుణులతో ప్రతి సంవత్సరం వార్షిక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఆ విధంగా మొదటి “IRC” మీటింగ్ 1934 సం|| లో నిర్వహించారు. కాలక్రమంలో IRC సంస్థను ఒక సొసైటీగా రిజిస్టర్ చేయించి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మొదట్లో IRC సభ్యత్వం 73 మందితో మొదలై ప్రస్తుతం 16,700 వరకు విస్తరించింది.

ఇంజినీర్లకు మరియు వృత్తి నిపుణులకు రహదారుల నిర్మాణంలో ఈ IRC సమావేశాలు తగిన మార్గనిర్దేశం చేస్తాయి. నూతన నిర్మాణ పద్ధతులు, పర్యావరణ సంబంధిత విషయాలు, రహదారి భద్రత, ప్రమాద నివారణలు తదితర అంశాలపై మేథోమథనం జరుగుతుంది. నాణ్యత ప్రమాణాలు మరియు ఇతర సాంకేతిక అంశాలపై విషయ పరిజ్ఞాన మార్పిడి జరుగుతుంది. ఈ చర్చలు వృత్తినిపుణులకు రహదారుల నిర్మాణంలో చాలా ఉపయోగపడుతాయి.

అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఈ సమావేశాలు మన రాష్ట్రంలో ఇంజినీర్లకు, కాంట్రాక్టర్లకు మరియు వృత్తి నిపుణులకు తమ పరిజ్ఞానం పెంచుకోవటంలో తద్వారా ఉత్తమ రహదార్ల నిర్మాణంలోను ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయి. ఈ IRC సమావేశాలలో రహదార్ల నిర్మాణానికి, నిర్వహణకు ప్రమాణాలను నిర్దేశించటం, సాంకేతిక మెలకువలను మెరుగు పరచటం, నిర్మాణ పద్ధతులను మరియు నూతన యంత్రాల వినియోగం, పర్యావరణ హితమైన నిర్మాణం, పర్యావరణ హితమైన పదార్థాల వినయోగం, రహదారుల భద్రత, ప్రమాద నివారణ వంటి అనేక అంశాలపై నిపుణులు చర్చించి మార్గసూచిక చేయటం జరుగుతుంది.

ఈ సమావేశ ఫలాలు మెరుగైన రహదార్ల నిర్మాణానికి మరియు మెరుగైన జీవన ప్రమాణాలకు ఎంతో సహకరిస్తాయి. నూతనంగా ఏర్పడిన మన రాష్ట్రానికి ఈ 77వ IRC సమావేశాల వల్ల చాలామేలు జరుగుతుంది.

- పర్యావరణ హితమైన నిర్మాణం మరియు నిర్వహణ.
- ఇంధన పరిమిత వినియోగం
- కార్బన్ ఉద్గారాలపై తగు నియంత్రణ.
- నూతన నిర్మాణ పద్ధతులు
- రీసైక్లింగ్ పద్ధతులు
- సహజ వనరుల వినయోగం పై నియంత్రణ
- ఇంటిగ్రేటెడ్ రవాణా వవ్యస్థ
- ప్రమాద రహిత ప్రయణం

జాతీయంగా మరియు అంతర్జాతీయంగా ఎంతో ప్రాముఖ్యం కలిగిన ఈ IRC సమావేశాలను మన తెలంగాణా ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తుంది.

ప్రియతమ ముఖ్యమంత్రి గారి ప్రోద్బలంతో మన రాష్ట్రానికి మరో 2656 కి.మీల నిడివి గల నూతన జాతీయ రహదారులు మంజూరు అయ్యాయి. ఇప్పటి వరకు ఉన్న 2573 కి.మీల కు ఇవి అదనం.

అంతేకాక ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర రహదారులు మరియు వంతెనల విస్తరణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. షుమారు రూ॥ 13,380 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 12790 కి.మి నిడివిగల రహదారులను రెండు/ నాలుగు వరసలుగా అభివృధి చేయటకు మరియు రెన్యూవల్స్ కు ప్రణాళికలు మంజూరు చేసింది. రాష్ట్రం తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో ఈ 77వ వార్షిక IRC సమావేశాలు మన రాష్ట్రానికి, రహదార్ల నిర్మాణ మరియు నిర్వహణ వ్యవస్థకు మెరుగైన జీవన ప్రమాణాలకు ఎంతో ఉపయోగపడుతాయి.

ఈ IRC సమావేశాలు రాష్ట్రానికి మరియు రహదారులు మరియు భవనములశాఖ పనితీరుకు తలమానికం కాగలవు.

## IRC విశిష్టత

- 1934 వ సంవత్సరం డిసెంబర్ 10వ తేదిన స్థాపించబడెను.
- 73 మంది సభ్యులతో స్థాపించబడి ప్రస్తుతం 16,700 మంది సభ్యులతో కొనసాగుతుంది. IRC లోని పలు ఇంజినీర్లు, ఉద్యోగులు మరియు రహదారుల సంబంధిత ఉద్యోగులు కలిసికట్టుగా ఐదు మిలియన్ మందికి పైగా ప్రత్యక్ష/పరోక్ష లబ్దిదారులకు ఏంతో విలువైన సలహా, సహాయ సహకారాలను అందిస్తారు.
- IRC, రోడ్లు మరియు వంతెనల నిర్మాణముల విషయంలోను జాతీయ ప్రామాణిక నిర్దిష్టతను కలిగియున్నది.
- ప్రమాదరహిత రోడ్ల నిర్మాణములలో సహకరిస్తూ దేశ ఆర్థిక పెరుగుదలకు, నాణ్యత గల జీవన విధానమునకు తోడ్పడుచున్నది.
- ఇంటెగ్రేటెడ్ రవాణా వ్యవస్థకు పర్యావరణ సమతుల్యత కలిగి సురక్షిత గమ్యస్థానము చేరుటకు సకరించుచున్నది.
- ట్రాఫిక్ నిబంధనలుగురించి ప్రత్యక్షమైన అవగాహనకు కృషి చేయుచున్నది.

## IRCవార్షిక సమావేశములు:

ఈ యొక్క IRC వార్షిక సమావేశములు ప్రతి సంవత్సరం నాలుగు రోజుల పాటు దేశంయొక్క ప్రముఖ నగరాలలో జరుగుతాయి. ఈ సమావేశాలలో జాతీయ రహదారుల ఇంజినీర్లు,పరిశోధన శాస్త్రవేత్తలు, కన్సల్టెంట్లు, నిపుణులు మరియు ఇతర ప్రొఫెషనల్స్ సమావేశమై రహదారుల గురించి సాంకేతిక మరియు విధాన సమస్యల గురించి నిర్ణయాలు తీసుకుంటారు. ఇప్పటి వరకు 76 సమావేశములు వివిధ నగరాలో జరిగినవి. గతంలో హైదరాబాద్ నగరంలో రెండు సార్లు IRC వార్షికసమావేశాలు జరుపబడ్డాయి. ఇటీవల 1998వ సంవత్సరంలో పబ్లిక్ గార్డెన్స్ లో IRC సమావేశములు జరుపబడ్డాయి. గత సంవత్సరం (76వ IRC) సమావేశములు మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని Indore నందు జరిగినవి.

## హైదరాబాద్ నగరము నందు IRC77వ వార్షిక సమావేశములు:

- IRC సెక్రెటరీజనరల్ గారు, తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానాన్ని అంగీకరించి IRC 77వ వార్షిక సమావేశములను హైదరాబాద్ లోజరుపుటకు(ఆతిధ్యం వహించుటకు) అంగీకారం జరిపినారు.

- IRC అధికారికంగా 77వ వార్షిక సమావేశములు 15వ తేదీ డిసెంబర్ నుండి 18 వ తేదీ డిసెంబర్ వరకు హైదరాబాద్ లో జరుపుటకుఅంగీకారం జరిగినది.
- గౌరవనీయులైన కేంద్రమంత్రి శ్రీ నితిన్ గడ్కారీ గారు, డిసెంబర్ 17న జరుగు మెగా ఈవెంట్ ప్రారంభోత్సవానికి గౌరవ అతిథిగా శ్రీ గౌIIకల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని ఆహ్వానించారు.
- 77వ IRCసమావేశములు గురించి ప్రభుత్వ ఉత్తర్వులు ఆర్.టి.నెం.404, తేదీ 12.08.2016 ప్రకారం ప్రభుత్య ముఖ్యకార్యదర్శి గారు రాష్ట్ర సలహ్ కమిటీ ఛైర్మన్ గాను మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ (ర&భ) శాఖ గారిని స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ గాను నియమించుట జరిగినది.
- 77వ ఐఆర్సి సమావేశములు సజావుగా జరుగుటకు 11 మంది (ర&భ) శాఖ పర్యవేక్షక ఇంజినీర్ ని అధ్యక్షులు గా గల 11 కమిటీ లు యేర్పాటు చేయుట జరిగినది.
- ప్రభుత్వం, ఈ సందర్భం గా HITEX,హైదరాబాద్ ని IRC 77 వవార్షిక సమావేశములు జరుపుటకు వేదికగా ఉత్తరవులు ఇచ్చినారు.

- ఈ సందర్భం గా 2500 నుంచి 3000 మంది వివిధ రంగాల నిపుణులు, ప్రతినిధులు హాజరు కాగలరని భావించు చున్నారు.

- కొత్తగా యేర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ అవకాశం ద్వారా జాతీయ, అంతర్జాతీయ పరంగా రహదారులు మరియు వంతెన నిర్మాణం లోని విన్నూతన పర్యావరణహిత technologies ను చర్చించుటకు మరియు తెలంగాణ రాష్ట్రంలోని రహదారుల వ్యవస్థ సామర్ధ్యం ను బహిర్గత పరచుటే గాకుండా ఈ అవకాశం రహదారుల నిర్మాణములో కొత్త ఆవిష్కరణలు కలుగచేయటకు దోహద పడును.

## ది. 12.12.2016 నాటి ప్రస్తుత స్తిథి

- ఈ వార్షిక సదస్సులో షుమారు 2500 అతిధులు పాల్గొంటారని అంచనా. ఇప్పటికే 1000 అతిధులు తమ ప్రతినిధుల జాబితాలను పంపారు. 26 రాష్ట్రాల నుండి, UP లోక్ నిర్మాణ్, NRRDA,TNRSP, హైవే పరిశోధన సంస్థ, చెన్నైల నుండి ఇంకా విదేశాలు, దేశీయ ప్రభుత్వ రంగ సంస్థలు, నిర్మాణ యంత్రాల తయారీదారులు, ముడి పదార్థాల తయారీదారులు మొదలైన రంగాలనుండి విచ్చేయుచున్నారు.
- కార్యక్రమాల వివరాలు:
  - ❖ సాంకేతిక/ అధ్యయన రంగాలలో పరిశోధన పత్రాలు.

- ❖ జాతీయ అంతర్జాతీయ సాంకేతిక వైజ్ఞానిక రంగాల నిపుణుల ప్రసంగాలు.
- ❖ నిర్మాణ తయారీ రంగాల పరికరాలు, పనిముట్లు, యంత్రాల ప్రదర్శన.
- ❖ IRC స్మారక ప్రచురణ.
- ❖ ప్రజా పనుల శాఖల కార్యదర్శులు / ఇంజినీరింగ్ చీఫ్ / చీఫ్ ఇంజినీర్లు/ మొదలైన ఉన్నతాధికారుల సమావేశాలు.
- ❖ IRC కౌన్సిల్ ఇంకా ఇతర సమావేశాలు.
- ❖ IRC కౌన్సిల్ ఎన్నికలు, నూతన కార్యవర్గం ఏర్పాటు.

<u>కార్యక్రమాల వివరాలు</u>

15-12-2016 @ 4.00 PM – సాంకేతిక ప్రదర్శన ప్రారంభోత్సవం: శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు, గౌరవ మంత్రివర్యులు రహదారులు మరియు భవనముల శాఖ & స్త్రీ శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

16-12-2016 @10.00 AM-Technical Sessions ప్రారంభోత్సవం: శ్రీ K. ప్రదీప్ చంద్ర గారు, IAS, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం.

17-12-2016 @ 11.00 AM – ప్లీనరీ ప్రసంగం శ్రీ నితిన్ గడ్కారి గారు, గౌరవ కేంద్ర మంత్రివర్యులు, భారత ప్రభుత్వం మరియు ముఖ్య అతిథి శ్రీ K. చంద్రశేఖర రావు గారు, ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రభుత్వం.

## Indian Roads Congress:

- IRC is established on 10th December, 1934. Starting with a modest Membership of 73 in 1934, now it has over 16,700 registered members comprising of engineers & professionals of all Stakeholders of road sector and has more than five million associates.
- Indian Road Congress is the Nation's most professional, multifaceted transnational institution, committed to evolve Standard Specifications for construction and maintenance of roads, bridges and road transportation.

## Annual Session of IRC:

- IRC conducts a 4 days annual Session every year in different parts of the Country, where the highway engineers, research scientists, consultants & other professionals meet and deliberate on the technical and policy issues pertaining to highways.

- IRC has so far conducted 76 Annual Sessions indifferent cities of the country. Previously, Hyderabad hosted the Annual Sessions twice and recently in Public Gardens in 1998. The last year Annual Session (76th IRC) was conducted in Indore, MP.
- IRC officially announced conducting 77th Annual Session in Hyderabad from 15th-18th Dec 2016.Government of Telangana, Roads and Buildings Department is hosting the 77th Annual Sessions of IRC from 15th to 18th December, 2016 at HITEX, Hyderabad.
- Hon'ble Union Minister Sri. Nithin Gadkari garu will inaugurate the Mega event on 17th of December and invited Sri K. Chandrasekhar Rao garu, Hon'ble CM to be the Chief Guest of Honour for the inaugural session.

- The secretary General, IRC has visited Hyderabad on 10.12.2016 to oversee the arrangements for this national event

Status as on 12.12.2016

- The Annual Session is expected to be attended by around 2500 delegates from various states of India. Already 1000 delegates are registered through online including nominations by 26 States and UP Loka Nirman, NRRDA,TNRSP, Highway research station, Chennai and also international delegates from Japan and California various state Governments/ PSUs 65 major construction equipment, material manufacturers are participating in technical exhibition.
- The following major events will take place during the sessions
  - ❖ Technical papers/ presentation by reputed Authors.
  - ❖ Technical sessions by 19 key National & International reputed speakers
  - ❖ Exhibition of infrastructure equipment.

- ❖ Release of IRC souvenir.
- ❖ Prl.secy/secy/ENCs/CEs meetings of PWDs of all states/UTS.
- ❖ IRC Council meetings, business meetings
- ❖ Election of new council & Installation of new executive committee for IRC.

The schedules of Key inaugural events are as follows

15-12-2016 @ 4.00 PM - Inauguration of Technical exhibition by Sri Tummala Nageshwara Rao, Hon'ble Minister Roads and Buildings Department and Women & Child Welfare Department.

16-12-2016 @ 10.00 AM - Inauguration of Technical Sessions by Sri K.Pradeep Chandra, IAS, Hon'ble Chief Secretary,Govt of Telangana.

17-12-2016 @ 11.00 AM – Plenary address by Hon'ble Minister Sri Nithin Gadkari with Sri K. Chandra Sekhara Rao as Chief Guest of honour.

తుమ్మల నాగేశ్వర రావు